స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 15 * సంచిక 176 * హైదరాబాద శనివారం 7-7-1962 * 4 పేజీలు 7 నయా పైసలు

101682

బీడి కార్మికుల కనీస వేతనాలు

హైదరాబాద్, జూలై 6. తెలంగాణా ప్రాంతంలో బీడీ [illegible] ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వు అంతకుముందే గెజెట్టులో ప్రకటించినట్లే తేదీముంచి అమలులోకి వస్తుంది. (1) పట్టణప్రాంతాలలో (గవర్నమెంటుతో కూడా) వెయ్యి బీడీలు చుట్టినందుకు, అర్హ కనీసవేతనాలు కలుపుకొని రు. 1.69 న.పై. (2) గ్రామీణ ప్రాంతములలో (గవర్నమెంటుతో కూడా) వెయ్యి బీడీలు చుట్టినందుకు రు 1.[illegible] న.పై. ఇందుకై "పట్టణప్రాంతాలు"గా హైదరాబాద్ ముప్పయి కార్పొరేషను, జిల్లా కేంద్రాలు, పట్టణాలు, [illegible] ప్రాంత సంఘాలు పరిగణింపబడతాయి.

చవుకగా పాలపొడి త[illegible]

న్యూఢిల్లీ, జూలై 6. వెన్నతీసిన పాలపొడి తయారుచేసే సంస్థలకు జిల్లావారీగా పోటీధర వారం సంతలో ఒక వ్యాసములో నిర్ణయించబడింది. [illegible] మానవనిర్మితము [illegible] కర్నూలులోని జిల్లాయందు [illegible] రూపొందించింది. గ్రామీణములో యీ పథకం [illegible] వచ్చును.

ఈ పద్ధతిలోని 10 పౌండు పాలపొడి తయారు రు. 8.62 నయాపైసలు ఖర్చుఅవుతుంది.

ఒంగోలుజాతి పశువుల పెంపకానికి కేంద్ర పథకం

అడవుల అభివృద్ధికి, కాఫీ తోటల పెంపకానికి కృషి

అడవులు, మత్స్యపరిశ్రమ, పశుసంవర్ధన శాఖలు సాధిస్తున్న ప్రగతి

హైదరాబాదు, జూలై 6

వైద్దరొయ్యలను ఇతర రకము చేపలను అధికముగా ఎగుమతి చేసేందుకయి విదేశ నిపుణుల సాయముతో సముద్రములో లోతుల్లోకి వెళ్ళి చేపల పట్టేందుకు ఒక సంస్థను ఏర్పాటుచేయడానికి రాష్ట్రప్రభుత్వ మత్స్యపరిశ్రమల శాఖ కృషిచేస్తున్నది.

అడవులు, మత్స్యపరిశ్రమ, పశుసంవర్ధన శాఖామంత్రి శ్రీ పల్లంరాజు నేడు శాసనసభలో తమ శాఖపద్దులను రు.4.[illegible] కోట్లమేరకు ప్రతిపాదిస్తూ పై విషయాన్ని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు తూర్పు తీరం రేవు కాకినాడలో పర్యవసానముతుందని ఈ రేవు ఏర్పాటుకు శీఘ్రగతిన చర్యలు తీసుకోవాలని అధికారుల బృందము ఒకటి పర్యవసానిందని అన్నారు.

చేపల నిలువ చేయడానికి శీతల కేంద్రాలు ఇతర సౌకర్యాలు కల్పన లోపాటు విశాఖపట్టణంలో మనీభవన కేంద్రము ఒకటి ఏర్పాటు చేయబడుతుందని చెప్పారు. విశాఖ పట్టణము, హైదరాబాదుల మధ్య ఇన్సులేటెడ్ వ్యాన్లు నడుపుటకు రైల్వేలు కోరబడినవని శ్రీపల్లంరాజు సూచించారు.

అడవుల గూర్చి మాట్లాడుతూ శ్రీ పల్లంరాజు అడవులకు పనివంలోగల బంధము భూములు శాశ్వతముగా అడవుల ఉపయోగానికై కేటాయించేందుకు వివరంగా పరిశీలించడము జరుగుతున్నదని ఇది కాకకేంద్ర పథకం క్రింద అడవుల పర్యే 2200 చదరపు మైళ్ళ ప్రాంతములో మన రాష్ట్రమందు చేపట్టబడుతూ వస్తున్నారు.

1957-58 లో అడవులపై రాబడి రు. 2.46 కోట్లుఉండగా 1961-62లో ఈ ఆదాయం రు. 8.58 కోట్లకు పెరిగిందని, రెండవ ప్రణాళికా కాలంలో అడవులు సమర్థవంతంగా నిర్వహించడానికి అటవీ ఉత్పత్తుల పరిశ్రమంగా ఉపయోగంలోకి తేవడానికి కృషి జరిగిందని 56.0 ఎకరాలలో చేపట్టిన ఇతర ఉపయోగకరమైన కలపచెట్లు 81600 ఎకరాలలో ఇంధనానికి పనికివచ్చే చెట్లు 24200 ఎకరాలలో శీఘ్ర మామిడి 450 ఎకరాలలో తేలికరకం కర్రచెట్లు నాటబడినవని మూడవప్రణాళికా కాలంలో అడవుల పెంపకానికి ఏయే చెట్లు నాటబడుతాయో తెలిపారు అటవీశాఖమంత్రి.

విశాఖపట్టణం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతం మరియు తూర్పుగోదావరి జిల్లాలో 400 ఎకరాలలో కాఫీతోటల పెంపకానికి రు. 15 లక్షల స్కీము మూడవ ప్రణాళికలో చేర్చబడింది ఈ వాల్టు వందల ఎకరాలలో 1961-63లో 170 ఎకరాలలో వేయబడగా వర్తమాన సంవత్సరంలో 181 ఎకరాలలోను కాఫీతోటలు వేయబడుతున్నవి.

మంత్రి శ్రీ పల్లంరాజు పశుసంవర్ధక శాఖ కృషిని గూర్చి పనివారాయ శేషరము ఒంగోలు జాతి రకపు ఎద్దులు ప్రాశస్త్యాన్ని గుర్తించినారని ఇందులకు ఒక స్కీము అమలుజరుపబడుతున్నదని రిపై తొలిదశలో రు.14లక్షం ఖర్చు అవుతుందని ఒంగోలు జాతి అవులు, ఎద్దులు ఈ పథకము క్రింద అభివృద్ధి పరచబడతాయని వీటి [illegible] గారు.

ఈ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆదిలాబాదులో కాఫీతోటల పెంపకాన్ని అభివృద్ధిపరచాలని కోరారు. భారతదేశపు కాఫీ కాంగో బ్రాండ్ కాఫీకన్నా శ్రేష్ఠమైనదని మదరాష్ట్రములో అరకులోయ, పాడేరులో మరి కొన్ని స్థలాలలో కాఫీ పెంపకాన్ని అభివృద్ధి పరచవచ్చని చిరన్నారు.

స్వతంత్రగ్రూపు నాయకుడు శ్రీ లచ్చన్న మత్స్య పరిశ్రమకు సంబంధించి తోడ్పడుటకై సహకార అభివృద్ధి కార్పొరేషన్‌కు ఏర్పాటుచేయాలన్నారు

ఎస్. ఆర్. కాట్లరాజమ్మా ప్రతిభాభారతి కేంద్రములో ఒక పశువుల ఆస్పత్రి ప్రతి పిల్లలో ఒక పశువుల డిస్పెన్సరీ ఉండాలని పశుదళములో చేరిన పట్టదారికి మరలోట్లు ఉండాలని సూచించారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఆం) సమగ్ర పాంచవర్ష పథకాన్ని ప్రశంసిస్తూ దీనివల్ల జిల్లాలో పాంచవర్ష దెబ్బతినకుండా చూడాలన్నారు. ప్రతి తాలూకాలోను గ్రామములోను అడవులపై భూమి కేటాయించి ప్రయోజనము లేదని అడవులు పెరుగగల ప్రదేశాలలోనే వానిని పెంచాలన్నారు.

అడవుల నరకివేతను నిరోధించడానికి అడవిప్రాంతాలలో ఎక్కువరోడ్లు వేయవలెనని శ్రీ గోవిడి గంగారెడ్డి (కాం) సూచించారు.

ఇంకా ఈ చర్చలో పాల్గొన్న సభ్యులు అడవుల పెంపకానికి పనికిరాని భూములను వేద్యానికై వదలాలని అటవీశాఖలో అంచగొండి తనాన్ని నిర్మూలించాలని రేవలు పట్టడానికై శిక్షణపాఠశాలల నెలకొల్పాలని కోరారు.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ సికింద్రాబాద్‌లోని మహబూబ్‌కళాశాల మైదానంలో ఈ నెల 5 వ తేదీన ప్రసంగిస్తున్న దృశ్యం.

3వారాలపాటు హైద్రాబాద్‌లో రాష్ట్రపతి మకాం

హైద్రాబాదు, జూలై 7

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం ప్రత్యేక విమానములో ఢిల్లీనుండి ఇక్కడికి వస్తున్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయములో వారు మకాం చేస్తారు.

శేరింపేట విమానాశ్రయములో రాష్ట్ర గవర్నర్ నవాబ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇతర మంత్రులు రాష్ట్రపతికి స్వాగతము చెప్తారు సిక్కు రెజిమెంట్ వీరి గౌరవ వందనము సమర్పిస్తుంది. రాష్ట్రపతి మూడు వారాలపాటు ఇక్కడ ఉండి శ్రీశైలం, తిరుపతి వెళ్ళుతారు. తరువాత దక్షిణభారత పర్యటనకు ఉపక్రమిస్తారు.

సిలోన్ ప్రధాని హంతకుని ఉరితీత

కొలంబో, జూలై 6

సిలోన్ ప్రధాన మంత్రి బండారు నాయకేను హత్య కేసులో సోమరామ నేటి ఉదయము 8 గంటలకు ఉరితీయబడినాడు.

సోమరామకు ఉరిశిక్ష విధింపబడగా అపీలు చేసుకొని ఉండెను. కాని లాభము లేక పోయింది. పొద్దలిమువలయిన సోమరామ ఉరితీయబడుటకు 24 గంటల ముందు కైదీవుడుగా మారాడు.

కాశ్మీర్‌లో ప్రధాని నెహ్రూ

శ్రీనగర్, జూలై 6

ప్రధాని నెహ్రూ నిన్న తమ విశ్రాంతి కాలాన్ని ఇక్కడికి 60 మైళ్ళ దూరములోగల పర్వత విశ్రాంతి గృహములో అధికార పర్యటన చూడటములో గడిపారు.

కాశ్మీరులో విశ్రాంతి తీసుకొంటున్న శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గూడా తమ సోదరుడు నెహ్రూతో కలిసి ఉంటున్నది. ప్రధాని నెహ్రూతో ఇక్కడికి వచ్చిన శ్రీమతి ఇందిరా గాంధి ఆమె కుమారులిద్దరు త్వరలో అమర్‌నాథ్‌కు వెళ్లగలరని తెలుస్తున్నది.

హైద్రాబాదు, జూలై 7

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం ప్రత్యేక విమానములో ఢిల్లీనుండి ఇక్కడికి వస్తున్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయములో వారు మకాం చేస్తారు.

శేరింపేట విమానాశ్రయములో రాష్ట్ర గవర్నర్ నవాబ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇతర మంత్రులు రాష్ట్రపతికి స్వాగతము చెప్తారు సిక్కు రెజిమెంట్ వీరి గౌరవ వందనము సమర్పిస్తుంది. రాష్ట్రపతి మూడు వారాలపాటు ఇక్కడ ఉండి శ్రీశైలం, తిరుపతి వెళ్ళుతారు. తరువాత దక్షిణభారత పర్యటనకు ఉపక్రమిస్తారు.

పెంపకానికి కృషి

అడవులు, మత్స్యపరిశ్రమ, పశుసంవర్ధన శాఖలు సాధిస్తున్న ప్రగతి

హైదరాబాదు, జూలై 6

వైద్దరొయ్యలను ఇతర రకము చేపలను అధికముగా ఎగుమతి చేసేందుకయి విదేశ నిపుణుల సాయముతో సముద్రములో లోతుల్లోకి వెళ్ళి చేపల పట్టేందుకు ఒక సంస్థను ఏర్పాటుచేయడానికి రాష్ట్రప్రభుత్వ మత్స్యపరిశ్రమల శాఖ కృషిచేస్తున్నది.

అడవులు, మత్స్యపరిశ్రమ, పశుసంవర్ధన శాఖామంత్రి శ్రీ పల్లంరాజు నేడు శాసనసభలో తమ శాఖపద్దులను రు.4.[illegible] కోట్లమేరకు ప్రతిపాదిస్తూ పై విషయాన్ని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు తూర్పు తీరం రేవు కాకినాడలో ఏర్పరచబడుతుందని ఈ రేవు ఏర్పాటుకు శీఘ్రగతిన చర్యలు తీసుకోవానికి అధికారుల బృందము ఒకటి ఏర్పరచబడిందని అన్నారు.

చేపల నిలువ చేయడానికి శీతల కేంద్రాలు ఇతర సౌకర్యాల కల్పన లోపాటు విశాఖపట్టణంలో మనీభవన కేంద్రము ఒకటి ఏర్పాటు చేయబడుతుందని చెప్పారు. విశాఖ పట్టణము, హైదరాబాదుల మధ్య ఇన్సులేటెడ్ వ్యాన్లు నడుపుటకు రైల్వేలు కోరబడినవని శ్రీపల్లంరాజు సూచించారు.

అడవుల గూర్చి మాట్లాడుతూ శ్రీ పల్లంరాజు అడవులకు పనివంలోగల బంధము భూములు శాశ్వతముగా అడవుల ఉపయోగానికై కేటాయించేందుకు వివరంగా పరిశీలించడము జరుగుతున్నదని ఇది కాకకేంద్ర పథకం క్రింద అడవుల పర్యే 2200 చదరపు మైళ్ళ ప్రాంతములో మన రాష్ట్రమందు చేపట్టబడుతూ వస్తున్నారు.

1957-58 లో అడవులపై రాబడి రు. 2.46 కోట్లుఉండగా 1961-62లో ఈ ఆదాయం రు. 8.58 కోట్లకు పెరిగిందని, రెండవ ప్రణాళికా కాలంలో అడవులు సమర్థవంతంగా నిర్వహించడానికి అటవీ ఉత్పత్తుల పరిశ్రమంగా ఉపయోగంలోకి తేవడానికి కృషి జరిగిందని 56.0 ఎకరాలలో చేపట్టిన ఇతర ఉపయోగకరమైన కలపచెట్లు 81600 ఎకరాలలో ఇంధనానికి పనికివచ్చే చెట్లు 24200 ఎకరాలలో శీఘ్ర మామిడి 450 ఎకరాలలో తేలికరకం కర్రచెట్లు నాటబడినవని మూడవప్రణాళికా కాలంలో అడవుల పెంపకానికి ఏయే చెట్లు నాటబడుతాయో తెలిపారు అటవీశాఖమంత్రి.

విశాఖపట్టణం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతం మరియు తూర్పుగోదావరి జిల్లాలో 400 ఎకరాలలో కాఫీతోటల పెంపకానికి రు. 15 లక్షల స్కీము మూడవ ప్రణాళికలో చేర్చబడింది ఈ వాల్టు వందల ఎకరాలలో 1961-63లో 170 ఎకరాలలో వేయబడగా వర్తమాన సంవత్సరంలో 181 ఎకరాలలోను కాఫీతోటలు వేయబడుతున్నవి.

మంత్రి శ్రీ పల్లంరాజు పశుసంవర్ధక శాఖ కృషిని గూర్చి పనివారాయ శేషరము ఒంగోలు జాతి రకపు ఎద్దులు ప్రాశస్త్యాన్ని గుర్తించినారని ఇందులకు ఒక స్కీము అమలుజరుపబడుతున్నదని రిపై తొలిదశలో రు.14లక్షం ఖర్చు అవుతుందని ఒంగోలు జాతి అవులు, ఎద్దులు ఈ పథకము క్రింద అభివృద్ధి పరచబడతాయని వీటి [illegible] గారు.

ఈ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆదిలాబాదులో కాఫీతోటల పెంపకాన్ని అభివృద్ధిపరచాలని కోరారు. భారతదేశపు కాఫీ కాంగో బ్రాండ్ కాఫీకన్నా శ్రేష్ఠమైనదని మదరాష్ట్రములో అరకులోయ, పాడేరులో మరి కొన్ని స్థలాలలో కాఫీ పెంపకాన్ని అభివృద్ధి పరచవచ్చని చిరన్నారు.

స్వతంత్రగ్రూపు నాయకుడు శ్రీ లచ్చన్న మత్స్య పరిశ్రమకు సంబంధించి తోడ్పడుటకై సహకార అభివృద్ధి కార్పొరేషన్‌కు ఏర్పాటుచేయాలన్నారు

కూరగాయల నిలువకు నగరంలో కోల్డ్ స్టోరేజి

ఈ సంవత్సరం నిర్మింపనున్నట్లు వ్యవసాయ మంత్రి వెల్లడి

హైద్రాబాదు, జూలై 6

1000 టన్నుల కూరగాయల నిలువ చేయుటకు హైద్రాబాద్ నగరములో ఒక కోల్డు స్టోరేజి కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ సహాయముతో యీ సంవత్సరము నిర్మింప బడుతుందని నేడు శాసనసభలో వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామరెడ్డి తెలిపారు.

వ్యవసాయోత్పత్తులను నిలువ చేయుటకుగూడ విశేష కేంద్రాలలో పెక్కు గోదాములు నిర్మింపబడతాయని, ప్రస్తుతము రాష్ట్రములో అట్టి గోదాములు 24 ఉన్నాయని మంత్రి చెప్పారు

వ్యవసాయ మద్దు శ్రీ కింద రు 8,76,60,100 గ్రాంటుకు అన్ని కోత తిర్మాణాలను ప్రతిపాదించ వలెనని అమోదము తెలిపింది.

గోదాముల నిర్మాణమువల్ల వ్యవసాయదారులు తమ ఉత్పత్తులనునిలువ చేయుటకు సౌకర్యము కలుగుతుంది పంటలపై ధరలు చాలా తక్కువ ఉంటాయి కనుక రైతులు తమ ధాన్యాలను పంటలపై అమ్మకుండా గోదాములందు నిలువచేసి వాటి ధరలో 75 శాతమువరకు బ్యాంకుల నుండి ఋణము పొందవచ్చు. మంచి ధరలు వచ్చినపుడు ధాన్యాన్ని విక్రయించవచ్చు.

రాష్ట్రములో చిన్న ట్రాక్టర్లను ఉత్పత్తి చేసేందుకై ఒక కొలాయి సంస్థకు అనుమతి యీయబడింది. ఒక ప్రాంతిక పారిశ్రామిక వేత్తగూడ ఒక చిన్న ట్రాక్టరును రూపొందించాడని. రైతులు ట్రాక్టర్లు పొందుటలో యున్న ఇబ్బందులు త్వరలో తొలగింపబడతాయని. రాష్ట్రానికి ఎరువుల సరఫరాగూడ యీ సంవత్సరం మెరుగైందని, గత మూడు మాసాలలో 2.55 లక్షల టన్నుల యూరియా లభించిందని, ఇంకా అదనముగా సరఫరా చేయుటకు భారత ప్రభుత్వము అంగీకరించిందని మంత్రి చెప్పారు

జిల్లాపరిషత్తు అధ్యక్షులు తమ ఇష్టానుసారము యూరియాను పంపిణీ చేయుట గతి తార్కికమిస్తూ ప్రతిజిల్లాకు కేటాయింపులు జరగాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించ లేదన్నారు.

చిన్న వ్యవసాయ క్షేత్రాలరుసులు పెద్ద వ్యవసాయ క్షేత్రాలను వెలకొల్పుటకు మంచిదని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందనిగూడ ఆయన అన్నారు.

మంజీరాబాజాజ్ స్కీం శంకుస్థాపన

కల్యగూర్ వద్ద, రాష్ట్ర ముఖ్యమంత్రికి చే

హైద్రాబాద్ జూలై 6

మంజీరాబాజాజ్ స్కీము, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, యీనెల 8వ తేదీ నేడు 10 గంటలకు సంగారెడ్డి సమీపంలోని కల్యగూరువద్ద శంకుస్థాపన చేస్తారు. (కల్యగూరు యిక్కడికి 80 మైళ్ళ దూరంలో వున్నది.

చెరకుపండేప్రాంతాల రోడ్లకు కేటాయించిన మొత్తాలు

అసెంబ్లీలో కమ్యూనికేషన్ల మంత్రి వివరణ

హైద్రాబాదు జూలై 6

రాష్ట్రంలోవున్న 8[illegible] తెలుపులో 8 షుగర్ ఫ్యాక్టరీలు వున్నాయి. అవి అన్నీ పనిచేస్తున్నాయని వాటికొరకు గత మార్చి అక్టోబరు నాటికి రు. 1.[illegible] కేటాయించబడినదని రాష్ట్ర అటవీ మత్స్యశాఖల మంత్రి శ్రీ మల్లయ్య పల్లంరాజు నిన్న అసెంబ్లీప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వేమన్న ప్రశ్నకు జవాబు చెప్పారు –

ఆడియో విజ్యువల్ ఎక్విప్‌మెంటు ఖరీదు చేయుటకు జిల్లా బడ్జెటులో నీటి కల్పించబడినదని ఈ పెట్టుబడి రు. 8 వేలమంచి రు 10 వేలవరకు వుంటుందని రాష్ట్ర సహకారశాఖమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి శ్రీ రాజగోపాల్ వాయుడు ప్రశ్నకు జవాబు ఇచ్చారు ఆడియో విజ్యువల్ ఎక్విప్‌మెంటు సెట్టును 62 జిల్లాలు ఖరీదు చేశాయని ఆయన పేర్కొన్నారు.

చెరకుపండే ప్రాంతాలకు చెందిన రోడ్లు 2వర్గాలుగా రూపొందించబడ్డాయని వాటిలో ఒకటి ప్రభుత్వ ఆధీనంలోను మరొకటి జిల్లా పరిషత్తు క్రింద వున్నాయని శ్రీ వి విశ్వేశ్వరరావు ప్రశ్నకు రాష్ట్ర గృహనిర్మాణ కమ్యూనికేషన్ శాఖల మంత్రి జనాబ్ మీర్ అహ్మద్ అలీఖాన్ ఇచ్చిన జవాబులో పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆధీనంలోవున్న రోడ్లకు 1961-62లో రూ. 8 లక్షలు 8 వేలు, 1962-63లో రు 10 వేలు కేటాయించబడ్డాయని జిల్లా పరిషత్తులకు చెందిన రోడ్లకు యీ రెండు సంవత్సరాలలో 5,70,000 రూ 5,43700లు కేటాయించబడ్డాయని ఆయన వివరించారు.

గవర్నమెంటు రోడ్లవద్దు క్రింద రూ. 7,54,0000లు గ్రాంటు మొత్తముగా విడిగా మంజూరుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని రాష్ట్రమంత్రి జనాబ్ మీర్ అహ్మద్ అలీఖాన్ చెప్పారు.

జిల్లాపరిషత్తుపరిధిలోని రోడ్లగ్రాంట్ల కొరకు 1962-63 బడ్జెటులో నల్గొండ నక్కా వద్దుక్రింద రూ 82 లక్షలు మొత్తంగ్రాంటుగా ప్రత్యేకించబడ్డాయనిఆయనవివరించారు. ఈ 8 వర్గాలకుచెందిన రోడ్లనిర్మాణ కార్యక్రమం మరుగుగా సాగుతున్నదని తనజవాబు

(వివరి పేజీ చూడుడు)

ఒరాన్‌లో తిరిగి అల్లరులు

కాపాపు 80 మందికి మరణించి యుంటారట

ఒరాన్, జూలై 6

నిన్న అల్జీరియా అంతట స్వాతంత్ర్యోత్సవం జరుపుకొనగా స్వాతంత్ర్యానంతరం ప్రథమ వర్ధంతిగా ఒరాన్ యినట అల్లరులు ప్రజ్వరిల్లాయి. ముస్లిం పరదర్శనం తుపాకిగుండ్లకు 20 మంది 80 మందివరకు చనిపోయి వుంటారు- 50 మంది గాయపడ్డారు.

యూరోపియనులు 18 గురు చనిపోయారని, 26గురు గాయపడ్డారని విశ్వసనీయంగా తెలిసింది- ముస్లింలు గూడ అదేసంఖ్యలో మరణించారని, గాయపడ్డ ముస్లింలుగూడ 25 గురు వ్యాపకటిలిపింది-

నిన్న అల్జీరియాలో అధికారరీత్యా స్వాతంత్ర్య వేడుకలు జరపబడినవి

డూక్వేడి కాన్సాస్‌లో ఆహారకొరత

అల్లరులవల్ల 25 గురి మరణం 200 మందికి గాయాలు

రియోడిజనేరియో, జూలై 6

బ్రాజిల్‌లోని డూక్వేడి కాన్సాస్‌లో జరిగిన అల్లరులు సందర్భంగా 25గురు మరణించారు- మరో 200 మంది గాయపడ్డారు- నిన్నటి సంతవారం కొరతవల్ల ప్రజలు వాటికై కొన్నిరోజులనుండి కాపలాకాసి నిలుస్తున్నారట- తుదకు ఆహారపదార్థాలు గోదాములపై దాడిజరుగగా పోలీసులనికై సైన్యం పిలువబడింది-

అల్లరులకు ముఖ్యకారణం నిన్న కార్మిక సంఘాలు సమ్మెచేయుటేనని వదువుకుకాస్తున్నారు- రవాణా కార్మికులు లేనందువలనగూడ చాలమంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నా తమ పనుల్లో రేడుటకు వీలులేకపోంది

శాసనమండలి ఎన్నికకు తీవ్రస్థాయిలో అభ్యర్థుల ప్రచారం

తెలంగాణా తూర్పు టీచర్ల నియోజకవర్గంలో

(గోలకొండ పత్రిక విలేఖరి)

వరంగలు, జూలై 6

తెలంగాణా తూర్పు ఉపాధ్యాయ నియోజక వర్గమునుండి శాసనమండలికి ఉపఎన్నిక జరగవలసిన తేదీ సమీపిస్తుండగా ఉపాధ్యాయు లోకంలో తీవ్రమైన సంచలనం కనిపిస్తున్నది రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అభ్యర్థిగా శ్రీ హోల్సాని నరసింగరావు, యూనియన్ వ్యతిరేకవర్గం తరపున శ్రీ కె. సుందర రామారావు రంగంలో ఉన్నారు. ఎన్నికల ప్రచారం తీవ్రంగా సాగుతున్నది.

యూనియన్ తరపున వరంగల్ జిల్లాలో ప్రచారానికి యూనియన్ పెద్దలు శ్రీయుతులు వి. వి. రామారావుగారు (యం.యల్.సి.) యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ రామన్ రావు అంబట్లిగార్లున్ను జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. రాఘవన్, శ్రీ కె. జగదీశ్వర్ రావు మరియు ఇతరులును పూనుకున్నారు.

తిరుగుబాటుదారుల తరపున శ్రీ ముత్తారెడ్డి (రాష్ట్ర ఉ. సం. ఎస్.టి.యు. ప్రెసిడెంట్) శ్రీ వి. సత్యనారాయణ (వరంగల్ జిల్లా ఉపాధ్యాయ పరిషత్ అధ్యక్షులు), తదితరులు ప్రచారము చేస్తున్నారు, వీరిరువురిని, మరి కొందరిని ఈ విషయంగా యూనియన్ నిర్ణయానికు వ్యతిరేకంగా, తిరుగుబాటు చేసినందుకు యూనియన్ కేంద్ర కార్యవర్గము సస్పెండ్ చేసింది-

ఈ తూర్పు తెలంగాణా నియోజక వర్గంలో ఆరుజిల్లాలు – నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉన్నాయి. ఓట్లసంఖ్య దాదాపు 2400 తిరుగుబాటుదారులకు పట్టుకొమ్మలుగా చెప్పబడుతున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో - నల్లగొండలో 400, ఖమ్మంలో 150, వరంగల్‌లో 880 దాదాపు ఓట్లున్నాయి. అయితే ఓటర్లన్నీ తమకే లభిస్తాయని మిగిలిన జిల్లాలలో ప్రయత్నాలు చేసుకుంటున్నామని తిరుగుబాటు దారులు అంటున్నారు. వరంగల్ జిల్లాలో 80 శాతం కన్న ఈ తిరుగుబాటు దారులకు లభించవని, కరీంనగర్ 600, నిజామాబాద్ 840 ఆదిలాబాద్ 250 దాదాపు ఓట్లలో 10 శాతం కన్న తిరుగుబాటు దారులకు వెళ్ళవని, నల్లగొండ, ఖమ్మం జిల్లాలలో యూనియన్ అభ్యర్థికే అధికమైన ఓట్లు రాగల అవకాశాలున్నవని యూనియన్ అధికారులు చెప్పుతున్నారు.

గడచిన రెండుపార్టు ఎన్నికలలో ఈవారు ప్రదర్శించబడుతున్న పట్టుదల అవిరామకృషి ఉపాధ్యాయులలోకనిపించలేదు. ఉపాధ్యాయుల వరకు మాత్రమే పరిమితమై ఉండవలసిన ఈ ఎన్నికల ప్రస్తావన, చర్చ పామామాన్యంలో కూడా తగినంత కుతూహలాన్ని పెంచుతున్నది. యూనియన్ సమైక్యతకాపాడటం ఒకవ్యక్తిగా మైనా తీవ్రతత్వంగా కాపిస్తున్నంత శ్రద్ధ వక్తి ఉపాధ్యాయ యువకార్యకర్తల్లో కనిపిస్తున్నది.

ఉపాధ్యాయ అభ్యర్థికే నిలువవలెనని యూనియన్ లోగడ నిర్ణయించేసి ఇప్పుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని తిరుగుబాటుదారులనేస్తున్న ప్రచారప్రభావం ఉపాధ్యాయులలోకంపై పనాత్రం పడుటలేదని, అందుకు కారణం తిరుగుబాటుదారులవలనవస్తున్న అభ్యర్థి కూడా ఉపాధ్యాయుడు కాకపోవడమేనని తెలుపబడుతున్నది

(మా వి)

మద్రాస్‌లో విద్యుచ్ఛక్తి కోత తొలగింపు

మద్రాస్, జూలై 6

విద్యుచ్ఛక్తి ఉత్పాదక రిజర్వాయర్లలో నీటి పరిస్థితి అభివృద్ధి రెండడం వల్ల గృహోపయోగం కొరకై వాడబడే విద్యుచ్ఛక్తిలో మద్రాస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 25 శాతం కోత తొలగింపబడింది

భూమి శిస్తు హెచ్చింపు నిర్ణయం మాజీ ప్రభుత్వమే చేసింది

శాసనమండలిలో శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

హైద్రాబాద్ జూలై 6

భూమిశిస్తు హెచ్చింపుచాలను నిర్ణయాన్ని యింతకు ముందటి ప్రభుత్వమే చేసిందని నేడు ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చలో మాజీ ప్రభుత్వంలోని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న శిస్తుహెచ్చింపును వ్యతిరేకించారు.

1962-63 ప్రణాళిక ఖర్చులపై వ్యవసాయ భూములపై 7 కోట్లవరకు పన్నులను వేయాలని 1961 నవంబరులో నంజప్పయ్య మంత్రివర్గం చేసిన నిర్ణయంలోని కొన్ని అంశాలను ఆర్థిక మంత్రి చదివి వినిపిస్తుండగా ప్రతిపక్షాలవారు పదే పదే అడ్డుతగిలారు. మంత్రివర్గ నిర్ణయంతో తాను యేకీభవించనందున రాజీనామా వ్యతిరేకిస్తున్నానని అల్లూరి అన్నారు. అందుచే యిది మంత్రి నిర్ణయమని ఆర్థికమంత్రి చెప్పారు.

భూమిశిస్తు హెచ్చింపుబిల్లు ఇవాళ పెట్టబడుతుంది

ధరణేశ్వరం ఆనకట్ట పట్టర్లకు పెరుగు సమస్యను యిప్పటి ప్రభుత్వం పరిష్కరించినదనుటను కూడ ఆర్థిక మంత్రి ఖండించారు కొల్లాపూరి పాలకుల, విక్రయశక్తి కమిషనరు అల్లూరియే నివేదికలు అని ఆయన అన్నారు.

గత రెండు ప్రణాళికల్లో వ్యవసాయ రంగంపై ప్రభుత్వం గొప్పమొత్తాలను పెట్టింది వ్యవసాయదారుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచిందని కనుకనే అదనపుపన్ను విధించాలని నిర్ణయించాలని మంత్రి తెలిపారు పన్నుబు కేవలం బిల్లును వ్యతిరేకించాలను పట్టుదలను వదలి మూడవ ప్రణాళిక గూర్చి యోచించాలని బ్రహ్మానందరెడ్డి కోరారు.

భూమిశిస్తును హెచ్చించిన కాంగ్రెస్ తెల్పుతిరుగుతుండటమును ప్రస్తావించి దీనికి మూడవ ప్రణాళిక ప్రగతిని దెబ్బతీసిందని అందుకు ప్రజాపోరము లభించిందని మంత్రి అన్నారు.

తెలంగాణ ప్రాంతీయ కమిటీలో కొనసాగుతున్నది తెలంగాణ పక్షపాతం లేకపోయినట్లు కారణం అదికేవలం కొనసత్యాన్ని పరిమితమగుట యని మంత్రి తెలిపారు.

అంతకు ముందు చర్చలో పాల్గొంటూ శ్రీ ఎస్. రాజ నిజామాబాద్ సాయుధకళాశాలను, వైద్యకళాశాలను నెలకొల్పాలని కోరారు. రాష్ట్రంలోని మందుల ఉత్పత్తి కర్మాగారాలకు సహాయం కొరకు అందజేయాలని గూడా ఆయన కోరారు.

శ్రీ సదాశివన్ చర్చను ముగిస్తూ ప్రభుత్వం ఋణదాతల్వారా పేరిందు డబ్బును ఉత్పాదక పనుల్లో వెచ్చించాలన్నారు.

ఆంధ్ర తేనేత సహకార పరిపాలనా విధానాలు తేనేపట్టు పంపిణీ యిమిడివుందో యింతవరకు తెలియదని ఆయన అన్నారు.

ఖాన్ అబ్దుల్ ఖయ్యూమ్‌ఖాన్ అరెస్టు

రావల్పిండి, జూలై 6

ప్రస్తుతము పదవిలేకుండ తేట్టి ముస్లిలీగ్ మాజీ అధ్యక్షులు ఖాన్ అబ్దుల్ ఖయ్యూమ్ ఖాన్ నిన్న లాహోర్‌లో అరెస్టు చేయబడినారు.

ప్రజాశాంతి పరిరక్షణ చట్టము క్రింద తమను అరెస్టు చేయబడినారని ఖాన్ మంత్రి పాకిస్థాన్ జాతీయ సమాచారశాఖలో తెలిపారు

చామరాజ్ జిల్లాలో వరదల ఉధృతి

హొన్నావర్, జూల

జనప్రియ రోడ్డు పిల్లల్ [illegible]

[illegible] వేత [illegible], జులై 6 [illegible] మహాత్మా [illegible] మధ్యం యొక్క [illegible] మైదానం [illegible] రోడ్డుమధ్య [illegible] స్థలపట్టల నుండి 11.00 గం॥ [illegible] నుండి 7గంటల [illegible] సికింద్రాబాదుని మూసి [illegible] కమీషనరు [illegible] హైదరాబాదులో ఆరోడ్డుపై [illegible] వాహనాలను నిషేధిస్తూ [illegible] సరమైన సైన్ బోర్డులను [illegible] క్షనులలో ఉంచుతారు 1962 [illegible] వ తేదీ నుండి యీ వుత్తర్వు [illegible]లోకి వస్తుంది. ఈ ఉత్తర్వును [illegible]ఘించిన వారు నేరస్థులుగా పరి[illegible]ంప బడ్తారు.

79 లక్షల విలువగల యంత్రాలు

తుంగభద్ర డాందగ్గర కొన్నేండ్ల నుండి పూరక పడియున్నవట

బెంగుళూర్, జులై 6

తుంగభద్ర డాం నిర్మాణము 1954 లోనే పూర్తిఅయినా రు. 79 లక్షల విలువగల యంత్ర సామగ్రి 1960 జనవరిలో గూడా ప్రాజెక్టు ప్రాంతములో పడియుండినట్లు 1962 ఆడిట్ నివేదికలో వెల్లడించబడింది.

మైసూర్ శాసనసభలలో ఆడిట్ నివేదిక ప్రవేశ పెట్టబడింది- రు-19లక్షల విలువగల యంత్రాలలో రు-68 65 లక్షల యంత్రాలు మరామతు చేయకున్న ఉపయోగపడవని, రు-15 44లక్షల విలువగల యంత్రాలు అసలే పనికి రావని, పనిఅయిపోయినా కొన్ని యేండ్ల పర్యంతము యంత్రాలు డాం దగ్గర యుంచుటవల్ల ప్రభుత్వానికి చాలా నష్టము కలిగిందని నివేదికలో వుంది.

1957-58 లో యితర ప్రాజెక్టు ప్రాంతాల నుండి శరావతి ప్రాజెక్టు ప్రాంతానికి చేర్చబడిన యంత్రాలు గత మూడేండ్లనుండి పూరకనే పడియున్నాయట.

డా॥ రాయ్‌కు కలకత్తా పౌరుల శ్రద్ధాంజలి

దుర్గాపూర్‌ను బిధాన్‌నగర్ గా మార్చాలని సభలో సూచన

కలకత్తా, జులై 6

ఒక గొప్ప బహిరంగసమావేశంలో మొన్న యిచట డా॥ బి. సి. రాయ్‌కు శ్రద్ధాంజలి అర్పింపబడింది.

కలకత్తా మేయర్ అధ్యక్షత వహించిన యీ సమావేశంలో అన్ని రంగాలకు చెందినవారు పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు ప్రాముఖ్యతగా డా॥ రాయ్ మెమోరియల్ కమిటీ యే ర్పాటు చేయబడింది. అమృత్‌బజార్ పత్రికా సంపాదకుడు తుషార్ కాంతిఘోష్ కమిటీ అధ్యక్షులుగా యేర్పాటయ్యారు. కమిటీలో బిహార్, ఒరిస్సా, అస్సాం ముఖ్యమంత్రులున్నట్లుగానున్నారు.

దుర్గాపూర్ పేరును "బిధాన్ నగర్" అని మార్చాలని సమావేశములో సూచించబడింది. డా॥ రాయ్ స్మారక చిహ్నముగా 25 లక్షలతో వైద్యాలయాలు నిర్మించుటకు తలపెట్టబడింది. అందుకుగాను అప్పటికప్పుడే 5 లక్షల విరాళము గూడా ప్రకటించబడింది-

కాంగ్రెసాధ్యక్షులు కామరాజ్ నాడార్ ప్రసంగిస్తూ ఉపన్యసించారు-

పద్మశ్రీ డి. నాగేశ్వరరావు పంతులు
అరుణ
స్త్రీల ఆరోగ్యపెభాగ్యాలకు
అమూల్యమైన మందు

బాంబేమార్బుల్ & టైల్స్ మార్ట్
వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు
ఈ క్రింది వాటిలో స్టాకిస్టులుగూడ
* మార్బుల్ (తెలుపు అండ్ రంగులవి)
* షాబాద్ రాళ్లు (కలకైనవి మరియు నునుపైనవి)
* మొసైక్ అండ్ గ్లేజ్డ్ టైల్
* రంగుల భస్మములు
5-2-297 నిజాంపాహిరోడ్, హైదరాబాద్.

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
7 జులై 1962
శనివారము

సుస్వాగతము

—0—

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణగారు యీనాడు

పదిన్నర గంటలకు ఆంధ్ర రాజధానీ నగరమైన హైదరాబాద్‌కు విచ్చేయు చున్నారు. రాష్ట్రపతి పదవికి ఎన్నికయైన తరువాత వారు యీనగరానికి మొట్ట మొదటిసారిగా వచ్చు చున్నారు. అందుచేత విమానాశ్రయములో వారికి ఘనమైన స్వాగతము జరుగగలదని చెప్పవచ్చును. హైదరాబాదు నగరానికి వారు క్రొత్తవారు కారు. నగరములోని వివిధ వర్గాలు, ప్రముఖ వ్యక్తులు, సంస్థలు వారికి సుపరిచితములైయున్నవి. వారు గడచిన రెండు దశాబ్దములలో బహుపర్యాయములు యిక్కడికి విచ్చేసియున్నారు. రాష్ట్రపతిగా ప్రథమ పర్యాయము యిక్కడికి వచ్చుచున్న యీసందర్భమున వారికి మా హృదయపూర్వకమైన సుస్వాగతము.

హైదరాబాదు నగరములో ప్రతి సంవత్సరము జూలై, ఆగస్టు నెలలలో మూడు వారాలపాటు దక్షిణ సదనమున గడుపవలెనని మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిర్ణయించి ఒక సాంప్రదాయమును నెలకొల్పి యున్నారు. ఈ సాంప్రదాయానికి అనుగుణముగానే డాక్టర్ రాధాకృష్ణగారు యీసారి యిక్కడికి విచ్చేయుచున్నారు. ఇదే సందర్భమున డాక్టర్ రాజేంద్రబాబుకూడ మన నగరములోనే యుండుట మిక్కిలి సంతోషకరమైన సంగతి. కొన్ని వారాల పాటు యీ ఉభయుల నివాసము వలన పవిత్రమైన వాతావరణము యేర్పడగలదని ఆశించవచ్చును. భారతీయ సంస్కృతి పట్ల గాఢమైన అభిమానము గలిగి నైతిక విలువలకు అత్యధికమైన ప్రాధాన్యము నిచ్చి తదనుగుణముగా తమ జీవితాలను గడుపుచున్న యీ ఉదారచరితుల ఆగమనము నగరపౌరులకు అత్యంత సంతోషకరమైన సంగతి.

రాష్ట్రపతి రాధాకృష్ణగారు తమ మూడు వారాల నివాసములో రాష్ట్రములోని కొన్ని ముఖ్య ప్రదేశాలకు వెళ్ళగలరని తెలియుచున్నది. నగరములో గూడ కొన్ని ముఖ్యసమావేశాలలో వారు పాల్గొనగలరు. రాష్ట్రపతికి జరుగు సన్మానాలలో హైదరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ పక్షాన జరుగు పౌర సన్మానము ప్రత్యేకముగా పేర్కొనదగినది. ఈ పౌర సన్మానములో వివిధ సంస్థలుగూడ పాల్గొనుట ముదావహము. ఈ సన్మానాలన్నియు ప్రజలకు రాష్ట్రపతి పట్లగల గౌరవాభిమానాలకు నిదర్శనము. మరొక మారు రాష్ట్రపతికి మాహృదయపూర్వకమైన సుస్వాగతమును తెలుపు చున్నాము.

> "ద్వారములు నాల్గు మూయంగ దక్కుండైన వాడ చూవె బ్రాహ్మణుండట్టి వాని కేల తపములును యజనంబులు దానములును వ్రతములును వేదకింకరత్వంబు దొడరుఁకు."
>
> —భారతము (శాంతి)

బాల బాలికలకు మధ్యాహ్న భోజనము

———

ఈ వారము మన రాష్ట్రములో జరిగిన కార్యక్రమాలలో ముఖ్యాతి ముఖ్యమైనది బడిపిల్లలకు మధ్యాహ్నభోజన సదుపాయానికి ప్రారంభోత్సవము. ఈ సదుపాయము అమెరికాలోని కేర్ సంస్థ ఆర్థిక సహకారముతో యేర్పాటు చేయబడుచున్నది. ఇప్పటి వరకు మదరాసు, కేరళ, పంజాబ్ రాష్ట్రాలలో యీ సదుపాయము కల్పించబడినది. కేర్ సంస్థ సహకార ఫలితముగ ప్రతి విద్యా సంవత్సరానికి రెండు నూర్ల రోజులలో రెండు లక్షల మంది బడిపిల్లలకు పగటి పూట ఉపాహారము లభించగలదు. మన రాష్ట్రములో చదువుకొను బడిపిల్లల సంఖ్య అనేక లక్షలవరకు గలదు. అందుచేత యీ కార్యక్రమమును యిక ముందు మరింత విస్తృతము చేయవలసి యుండును. నిర్బంధ విద్యాబోధన విజయానికి యీసదుపాయము మిక్కిలి అవశ్యకమైనది. ఈ సదుపాయము కల్పించిన అమెరికా ప్రభుత్వానికి కృతజ్ఞతలు సమర్పించవలసి యున్నది. ఇక ముందు ఈ సదుపాయము మరింత విస్తరిల్లి రాష్ట్రములోని అన్ని ప్రాంతాలకు వర్తింపజేయుటకు ప్రభుత్వము కృషి చేయగలదని ఆశించుచున్నాము.

కొత్తగా అక్షరాస్యులైన వారికి పుస్తకాలు

పోటీకి గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 6

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కొత్తగా అక్షరాస్యులయిన వారికి పనికి వచ్చే పుస్తకాలలో ఉత్తమమయిన వాటికి బహుమతులు ఇవ్వడానికిగాను ఏర్పాటు చేసిన 9వ పోటీకిపుస్తకాలను పంపడానికి పెట్టిన గడువు జులై 20వ తేదీ వరకు పొడిగించారు. యీ పోటీకి సంబంధించిన వివరాలు తెలుసుకొనగోరేవారు కనీసం 9 అంగుళాల పొడవు, 4 అంగుళాల వెడల్పుఉన్న స్టాంపులు అంటించని కవరుపై స్వంత చిరునామా వ్రాసి, ఆ కవరు ఉత్తరముతోపాటు పంపేటట్లయితే, యీ పోటీకి సంబంధించిన సమాచారము అంతా వారికి అందజేయబడుతుంది. ఉత్తరంతీసుకోవలసిన అడ్రసుకు వ్రాయాలి:- స్పెషల్ ఆఫీసరు, లిటరేచర్, (ఎస్.డబ్ల్యు. 2), విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ.

ఉత్తరాలకు త్వరగా ప్రత్యుత్తరం ఇవ్వడానికి వీలుగా దరఖాస్తుదారులు కవర్లను ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాసి పంపాలి.

వెనిజులా జాతీయ దినోత్సవం

రాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జులై 6

వెనిజులా జాతీయ దినోత్సవ సందర్భంలో వెనిజులా అధ్యక్షునికి రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలుపుతూ యీ క్రింది సందేశం పంపారు. "వెనిజులా జాతీయ దినోత్సవసందర్భంలో భారత ప్రజల తరపున, ప్రభుత్వం తరపున, నా తరపున, మీకూ, మీ ప్రజలకు హృదయ పూర్వకమయిన శుభాకాంక్షలు తెలియచేస్తూ మీరందరూ సకల ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలనికోరుతున్నాను."



వరంగల్ జిల్లా పరిషత్ భవనానికి శంకుస్థాపన చేసిన తరువాత జూన్ 30వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం.

బలూచిస్థాన్ లో క్రూర హింసాకాండ

పాక్ జాతీయ శాసనసభలో సర్దార్ అతావుల్లా ఖాన్ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 6

పాకిస్థాన్‌లో రక్తపాత రహిత విప్లవమని వర్ణించబడిన ఆయూబ్‌ఖాన్ అధికారానికి వచ్చిన ఘట్టంలో తీవ్రమైన హింసాచర్యలు కిరాతక కృత్యాలు పాక్ సైనికులు జరిపారని సర్దార్ అతావుల్లాఖాన్ (బలూచిస్థాన్) పాక్ జాతీయ శాసనసభలో ఈ మధ్య చేసిన ప్రసంగంలో తెలిపారు.

సర్దార్ అతావుల్లాఖాన్ అయూబ్ ఖాన్ అధికారంలోకి వచ్చిన తొలి ఆరునెలల్లో పాకిస్థాన్ సైన్యపు కిరాతక కృత్యాలవల్ల బలూచిస్థాన్‌లోని సర్వజాలాన్నీ వెక్కుటితో తడియాయని ఇట్టి రాక్షసచర్యలు బ్రిగేడియాలో ఫ్రేంచి సైనికులుతప్ప మరెవ్వరు చేసి ఉండరన్నారు.

బడ్జెట్ చర్చసందర్భంగా అతావుల్లా చేసిన ఈ ప్రసంగంపై జోక్యం కల్గించుకొని మార్షల్ లా అమలుజాలంలో బలూచిస్థాన్‌లో తిరుగుబాటు జరిగి ఉండవచ్చునని దాన్ని అణచడానికి ప్రభుత్వం కనీసచర్యలనే తీసుకున్నదని అంగీకరించారు.

అతావుల్లా తెలిపిన వివరాలుఇవి:- 1958 అక్టోబర్‌లో ఆయూబ్ ఖాన్ పాక్ ప్రభుత్వాన్ని కైవశము చేసుకోగానే బలుచిస్థాన్‌పైకి 15 వేల సైనికులు నడిపించబడినారు. వీరు బలుచి ప్రజలఆచరణలో తుపాకులు, ఫిరంగులు, బాంబులు, విమానాలవాడారు. వందలమంది బలుచిప్రజలు అరెస్టు చేయబడి కాన్‌సెంట్రేషన్ శ్యాంపుల్లో ఉంచబడ్డారు. కొంతమంది తంత్రకింద్రులుగా కట్టబడి వారి తలలు నీళ్ళుపోసిన బకెట్‌లలో ముంచబడి స్పృహతప్పేలా చేయబడేవి. కొంతమంది వెంట్రుకలకుకట్టి వ్రేలాడతీయబడి కాళ్ళక్రింద మంటపెట్టేవారు. కొంతమంది ఇరువదిరోజుల పర్యంతం రాత్రింబవళ్ళు నిల్చుండపెట్టడంవల్ల కాళ్ళు వాచి వారు తొడుగుకున్న పాజామాలు కత్తిరించవలసి వచ్చేది.

వధింపబడినవారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని జప్తు చేయబడిన ఆస్తుల వాపస్ చేయాలని ఇంకా నిర్బంధంలో ఉన్నవారిని విడుదల చేయాలని అతావుల్లా కోరాడు.

పంచాయతీరాజ్య శిక్షణ కార్యక్రమం

అనేకమంది అనధికారులకు శిక్షణ ప్రయోజనాలు

న్యూఢిల్లీ, జులై 6

దేశంలో పంచాయతీరాజ్య కార్యకర్తల శిక్షణ కోర్సులలో అనేక మంది అనధికారులు చేరి ప్రయోజనంపొందుతున్నారని సమాజవిజ్ఞాన, పంచాయతీరాజ్య పరిశోధనా జాతీయ మండలి సమావేశంలో తెలియచేయబడింది. ఈ సమావేశం మొన్న యిక్కడ జరిగింది. ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులకు గ్రామాలలోనే సమాజవికాసకృషిలో శిక్షణ యివ్వాలనీ ప్రస్తుతానికి ప్రాథమిక పాఠశాలల అధ్యాపకుల శిక్షణ కళాశాలలలోని అధ్యాపకులకు పునశ్చరణ తరగతులు నిర్వహించబడుతున్నాయనీ, గ్రామాలలోని అధ్యాపకులకు నేరుగా శిక్షణ యివ్వాలనీ ఈ సమావేశం అభిప్రాయపడింది.

యువకులకు, స్త్రీ కార్యకర్తలకు శిక్షణ యివ్వడానికి తీసుకున్న అనేక చర్యలకుహర్షంప్రకటించారు జాతీయ శిక్షణ సంస్థ, పంచాయతీ రాజ్యశిక్షణ కేంద్రాలు, యువజన శిక్షణ కేంద్రాల వ్యవహారాలను చూడడానికి ఈసమావేశంమూడురంగాలను నెలకొల్పారు వివిధశిక్షణ కేంద్రాలకు విద్యావిషయక సలహాలివ్వడానికి జాతీయ స్థాయిలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ జట్లను నెలకొల్పడానికి ఈ మండలి అంగీకరించింది.

సహకారబ్యాంకుల అప్పులకు ప్రభుత్వం హామీ

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాదు, జులై 6

వివిధ నిర్ణీత కార్యక్రమాల కొరకు రాష్ట్రంలోని సహకార బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిజర్వు బ్యాంకులను పొందే ఋణాలకు ప్రభుత్వం హామీ యివ్వాలన్న ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం అమోదించింది. మంత్రివర్గం చేసిన ఈ నిర్ణయ దృష్ట్యా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన చేనేత సహకార సంస్థలకు ఆర్థిక సహాయం చేయుటకు ఆంధ్రా సెంట్రల్ కోపరేటివ్ బ్యాంకుకు హైదరాబాదు కోపరేటివ్ ఎపెక్సు బ్యాంకుకు రూ 182 లక్షలు, రూ 67 లక్షలు రిజర్వుబ్యాంకునుంచి ఋణము లభించే అవకాశ మేర్పడుతుంది.

స్టేట్ బ్యాంకునుంచి అప్పుపొందే యితర బ్యాంకుల పేర్లు యీ దిగువ నీయబడినవి. తెలంగాణాలోని సహకార సంస్థలద్వారా సరఫరాఅయ్యే కెమికల్ ఫెర్టిలైజర్లు కొరకు పెట్టుబడి పెట్టడానికి హైద్రాబాదు కోపరేటివ్ ఎపెక్సుబ్యాంకుకు 30 లక్షలు ఋణంగా లభించగలవు. సమీకృత వ్యవసాయ ప్యాకేజి కార్యక్రమము అమలుకు ఏలూరు కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు రూ 90 లక్షలు, మచిలీపట్నం కోపరేటివ్ బ్యాంకుకు రూ 10 లక్షలు, రాజమండ్రి కోపరేటివు బ్యాంకుకు రూ 28 లక్షలు అప్పుగా స్టేట్ బ్యాంకునుంచి లభిస్తుంది.

వేరు శెనగ ఖరీదు చేయుటకై ఆంధ్ర కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ స్టేట్ బ్యాంకువద్ద అప్పుగా తీసుకొనే రూ 8 లక్షలుకూడ ప్రభుత్వము హామీ యిస్తుంది.

(ఎ. ఎస్. ఎస్.)

శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల శాఖ

ఉద్యోగుల సంఖ్య 600 కు పెంపుదల

న్యూఢిల్లీ, జులై 6

విదేశాలనుంచి తిరిగివచ్చిన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులకు తగిన ఉద్యోగాలు లభించేవరకూ పని చేయడానికి నెలకొల్పిన కేంద్ర శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులశాఖ పెంచింది సంఖ్య 600 కు పెంచారు. 1960-61 లో అట్టి వారి సంఖ్య 100 నుంచి 200 కూ, 1962 నవంబరులో 200నుంచి 300కూ పెంచడం జరిగింది

యూనియను పబ్లికు సర్వీసు కమిషన్ అధ్యక్షుడు లేదా సభ్యుడు, కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి, భారత వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి ప్రతినిధి యూనియను పబ్లికు సర్వీసు కమిషన్‌తో సంప్రతించే ఏర్పాటా నామినేటు చేసే ముగురు శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో కూడిన ఒక ప్రత్యేక బోర్డు యీ శాఖలోకి తీసుకునే అభ్యర్థుని నిర్ణయిస్తుంది భారత దేశంలోని ప్రముఖులు కలవారిని కూడా ఈ శాఖలోకి తీసుకుంటారు

ఇండియా - ఉత్తర కొరియాలు

వాణిజ్యఒడంబడిక పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 6

ఇండియా, ఉత్తరకొరియాలమధ్య వాణిజ్య ఒడంబడికను 1958 డిసెంబరు 31 వ తేదీవరకు పొడిగిస్తూ, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ కె. ఎల్. దలాల్, కొరియా ప్రజాస్వామిక ప్రజారిపబ్లిక్ వాణిజ్య ప్రతినిధి శ్రీ రిమ్ దల్ సుప్ ఒకరి కొకరు మొన్నిచట అధికార పత్రాలను అందజేసుకున్నారు. ఇండియానుంచి ఉత్తరకొరియాకు యెగుమతి అయ్యే ముఖ్యమయిన సామగ్రులు ఇవి:- ఫెరో మాంగనీసు, తోలు సామగ్రులు; నూలు వస్త్రాలు; చేతయారీ వస్తువులు; కాకతాళీయాలు; మైకా; లక్క మొదలైనవి. ఉత్తర కొరియా నుంచి ఇండియాకు దిగుమతి అయే వస్తువులు ఇవి:- రసాయనాలు; ఎరువులు; ఎలెక్ట్రాలిటిక్ తుత్తునాగం; హైస్పీడు ఉక్కు; స్పెషలు ఉక్కు; ఆంధ్ర సైట; వివిధరకాల యంత్రాలు పరికరాలు.

'ఉస్మానియా' సెనెట్‌కు 6గురు ఏకగ్రీవ ఎన్నిక

రాష్ట్ర అసెంబ్లీ నుంచి

హైదరాబాదు, జులై 6

ఉస్మానియా యూనివర్సిటీ సెనెట్‌కు రాష్ట్ర అసెంబ్లీ నుంచి యీ క్రింది ఆరుగురు యేకగ్రీవంగా యెన్నికైనట్లు ప్రకటించబడినది. శ్రీమతి లోడామిశ్రీ, శ్రీ అర్సనపల్లి వెంకటేశ్వరరావు, ఆజాద్ మహ్మద్ కమాలుద్దీన్ అహ్మదు, శ్రీ బాగారెడ్డి, శ్రీ వాసుదేవ్ కృష్ణన్ జీ నాయక్, కె.వి. నారాయణ రెడ్డి.

విజయవాడ డ్రయినేజి పథకానికి 35లక్షలు

8వ పంచవర్షప్రణాళికలో

మంజూరు చేయాలని అభ్యర్థన

విజయవాడ, జులై 6

విజయవాడ ఉత్తర భాగములో డ్రయినేజి పథకాన్ని పూర్తిగా అమలు పరచుటకు మూడవ ప్రణాళికలో కనీసము 35 లక్షలు మంజూరు చేయాలని కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి డి. ఎస్. రాజుకు ఒక నివేదిక అందజేయబడింది. ఈవిషయమై సానుభూతితో పరిశీలన జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు.

బ్యాంకుఅవార్డులోని విశేషాలు

న్యూఢిల్లీ, జులై 6

జస్టిస్ కె. టి. షా ప్రభుత్వానికి సమర్పించిన బ్యాంకు అవార్డులో బ్యాంకు ఉద్యోగులకు ప్రస్తుతంఇస్తున్న కరువు భత్యంలో చాలా భాగం వారి పారిశ్రమిక వేతనంలో కలిపివేయడం, మూడు తరగతులలో బ్యాంకుల వర్గీకరణ, బ్యాంకు ఉద్యోగుల వేతనపు స్కేళ్ళ హెచ్చింపుసకు సిఫారసు చేశారు. ఈ అవార్డు అసాధారణ గజెటులో ప్రకటింపబడింది. దీనిని ప్రభుత్వం ఆమోదించింది.

అధికార ఏజంట్లకు కమీషన్ హెచ్చింపు

హైదరాబాదు, జులై 6

ప్రమాణీకరించబడిన ఏజన్సీ విధానాన్ని అనుసరించి నియమించబడిన అధికార ఏజంట్లద్వారా 10 సంవత్సరాల ట్రెజరీ సేవింగ్ డిపాజిటు సర్టిఫికెట్లు 15 సంవత్సరాల ఏస్వీటి సర్టిఫికెట్లు అమ్మకాలపై యిచ్చే కమీషన్ 1962 జూన్ 1 వ తేదీ నుండి 1/2 శాతము నుండి 1 శాతానికి పెంచాలని భారత ప్రభుత్వం ఆదేశించింది. పైతేదీన లేక ఆతర్వాత జరిగే అమ్మకాలపై పై విధంగా హెచ్చింపు కమీషన్ యిస్తారు

ఉద్యోగాలప్రమోషన్లకాలంలో కమ్యూనల్ జీ. వో అమలు

చేరుబడుతుందని శాసన మండలిలో ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాదు, జులై 6

ఇటీవల పరిచయబడ్డ కమ్యూనల్ జీ.వోను ప్రభుత్వ సర్వీసులలో వున్న వారికి ఉద్యోగ ప్రమోషన్లు జరుగు సమయంలో అమలుజరుపుటకు రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న శాసనమండలిలో వెల్లడించారు.

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ డి.వి. మల్కాజాస్త్రి ప్రశ్నకు అయన జవాబు చెబుతూ ఈ జీ వో అమలునుంచి మినహాయించబడ్డ శాఖలేమైనవుంటే తెలుపవలసిందని ఆయా ప్రభుత్వ శాఖలను కోరటం జరిగిందని వాటినుంచి సమాచారం అందగానే దానిని సభకు సమర్పించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంలో వచ్చిన ఉపప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ ఈ రిజర్వేషన్లవల్ల సర్వీసులలో పరిణామాలు వచ్చేది లేనిది గమనించటం జరుగుతుందని చెప్పారు

కేంద్ర ప్రభుత్వోద్యోగులకుప్రమోషన్లు రిజర్వేషన్లు అంటూవున్నాయా అన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి తమకీ విషయమై యే విధమైన సమాచారం రాలేదని చెప్పారు. రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన మీదట సంజీవయ్య మంత్రి యీ జీ వోను చేసిందని ఆయన తెలిపారు

పశ్చిమదేశాల నుండి పంచదార దిగుమతి

ప్రెసిడెంట్ కెనడీకి అధికార మిస్తూ అమెరికా సెనెట్‌లో

బిల్లు ఆమోదం

వాషింగ్‌టన్, జులై 6

వచ్చే 2న్నర సంవత్సరాలందు పశ్చిమ దేశాలనుండి 375000 టన్నుల పంచదారను కొనేందుకు ప్రెసిడెంట్ కెనడీకి అధికార మిచ్చు బిల్లును అమెరికా సెనెట్ ఆమోదించింది.

ఈమధ్య ఆమోదింపబడిన పంచదార చట్టం క్రింద డొమినికన్ రిపబ్లిక్‌కు, పేరూకు అధిక కోటాలను యిచ్చుటకు నిన్నటి బిల్లులో వీలుంది. ఆస్ట్రేలియాకు గూడ కోటా కేటాయించే బిల్లు అనుమతిస్తుంది.

పశ్చిమ దేశాలుకాక యితరదేశాల నుండి పంచదార చట్టంక్రింద దిగుమతి చేసుకునుటకువున్న వీటును తొలగించుటకు తేబడిన సవరణ త్రోసివేయబడింది. సవరణ త్రోసివేయబడినందున పంచదార చట్టంక్రింద ఆస్ట్రేలియా, ఫిజీదీవులు, భారతదేశం, దక్షిణ ఆఫ్రికా, ఐర్లాండుకు యిచ్చిన కోటాలందు మార్పుండదు.

హిందూ మహాసముద్ర పరిశోధనా పథకం

భారతదేశ కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 6

హిందూమహా సముద్ర పరిశోధనా పథకం క్రింద భారతదేశ కార్యక్రమం సముద్ర పరిశోధనల భారత జాతీయ సంఘం ఖరారుచేసింది.

ఈ పరిశోధనలలో పాల్గొనడానికి వాణిజ్య భారతీయ నౌకలకు అవసరమయిన ఏర్పాట్లు చేస్తారు. కేంద్ర రక్షణ, ఆహార వ్యవసాయ, వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాలు, ఉక్కుఖాని పరిశ్రమలు రవాణా కమ్యూనికేషన్లు మంత్రిత్వ శాఖలనుంచిశాస్త్రజ్ఞులను తీసుకుంటారు

ఈ క్రింది ప్రాంతాలలో పరిశోధనలు జరుగుతాయి. భూమధ్యరేఖకు ఎగువన అరేబియా సముద్రపు ఉత్తర ప్రాంతం 60 రేఖాంశ పశ్చిమసరిహద్దుగానూ, సుమత్రాతోస్తా, అండమాన్ నికోబార్ దీవులు తూర్పు సరిహద్దుగానూ, భూమధ్యరేఖకు దక్షిణాన 12వ అక్షాంశవరకూ పరిశోధనలు జరుగుతాయి. పశ్చిమాన ఆఫ్రికా తూర్పుతీరవరకూ కూడ పరిశోధనలను విస్తరింపజేస్తారు. అంతరిక్ష పరిశోధనల విషయంలో సముద్రానికి వాతావరణానికిగల సంబంధాలను పరిశీలిస్తారు. సూర్యుడు, ఆకాశం వాయువు, వర్షిడి, శాపక్రమం, చెమ్మ మొదలయిన విషయాలను గురించి పరిశీలనలు జరుగుతాయి.

బొంబాయిలో కొలాబాలోగల స్థానీయ వాతావరణ కేంద్రం హిందూ మహాసముద్ర పరిశోధనల వాతావరణ కేంద్రాన్ని ప్రత్యేకంగా యేర్పాటు చేస్తారు.

భారతదేశం చుట్టుప్రక్కలగల జల సముదాయాన్ని గుర్తించి, నిర్వచించి, ఋతువులకీత్యా వర్షపు నీరుపులను పరిశీలిస్తారు. భూగర్భ భూభౌతిక పరిశీలనలుకూడ జరుగుతాయి.

హిందూమహా సముద్రపు వైశాల్యం 28 000,000 చదరపు మైళ్లు అంటే ఆది భూమి వైశాల్యంలో 14 భాగం అయినప్పటికీ దానిని గురించి యెక్కువ ఎవరికీ తెలియదు.

కాంగ్రెస్‌లోచేరునట్టి ఇతర పార్టీల టికెట్లపై యెన్నుకోబడినవారు

శాసనసభ మొదలగు వాటిసభ్యత్వాలకు రాజీనామా యీయాలని మహారాష్ట్రపి.సి.సి.నిర్ణయం

బొంబాయి, జులై 6

పార్టీలో నూతనంగా చేరువారు శాసనసభ, జిల్లా పరిషత్తు, స్థానిక సంస్థలు మొదలైన వాటికి యితర పార్టీల టికెట్లపై యెన్నుకోబడినవారైతే వాటి సభ్యత్వాలకు రాజీనామాలియాలని మహారాష్ట్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది.

అమెరికా స్వాతంత్ర్య దినాన రోడ్డుసంఘటనలో 138 గురిమృతి

న్యూయార్కు, జులై 6

అమెరికా స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా గత మంగళవారం నుండి బుధవారం మధ్యరాత్రివరకు 80 గంటల కాలంలో రోడ్డు సంఘటనలందు న్యూయార్కునగరంలో 138మందిచనిపోయారని అధికారికార్యాలయ ప్రకటించబడింది. ఇంతవరకు ఒక్క రోజులో యిన్ని మరణాలు యెప్పుడూ జరుగలేదు.

వ్యాపార సంస్థగా ఇండియన్ ఆయిల్ కంపెనీ

భారత ప్రభుత్వంచే స్థిరీకరణ

న్యూఢిల్లీ, జులై 6

ప్రభుత్వ యాజమాన్యాన మూడు సంవత్సరాల క్రితం యేర్పడిన ఇండియన్ ఆయిల్ కంపెనీ దేశంలో ఒక వ్యాపారసంస్థగా స్థిరపడింది.

ఈ కంపెనీ కాండ్లా, బొంబాయి, కొచ్చిన్, విశాఖపట్టణం, కలకత్తా రేవులలో ఐదు నిలవ కేంద్రాలూ, దేశంలోపంపిణీకి దేశ వ్యాప్తంగా 28 పంపిణీ డిపోలను యేర్పాటు చేసింది.

ఇండియన్ ఆయిల్ కంపెనీ 1959 జూన్ 8 వ తేదీన బొంబాయిలో లాంఛనముగా స్థాపించబడింది. కాని గత రెండుసంవత్సరాల మధ్యనే ఈ సంస్థ వ్యాపార కార్యక్రమాలు ప్రారంభించింది ఈ కంపెనీకి బొంబాయి రేవులో 1960 డిసెంబరు 17వ తేదీన శుద్ధిచేసిన చమురు తొలిసారిగా దిగుమతి అయింది.

గత 22 నెలలలోనూ, ఈ కంపెనీ సుమారు 20 కోట్ల నాణ్యమయిన పెట్రోలియం ఉత్పత్తులనూ, (జ్యోతి కిరణాయిలు, ట్రాక్టరు ఇంధనం, ఫర్నెస్ ఆయిల్ మొదలయినవి)దిగుమతి చేసుకుంది.

బర్మాలోక్రొత్తరాజకీయ పార్టీ

స్థాపనకు రెవల్యూషనరీ కౌన్సిల్ నిర్ణయం

రంగూన్, జులై 6

బర్మా రెవల్యూషనరీ కౌన్సిల్ ప్రభుత్వం రూపొందించే సోషలిస్టు కార్యక్రమాల అమలు జరిపేందుకయి ఒక రాజకీయపార్టీ స్థాపనకు రెవల్యూషనరీ కౌన్సిల్ మొన్నరాత్రి నిర్ణయించింది. ఈ రాజకీయపార్టీ స్థాపనలోని ప్రధాన ఉద్దేశ్యం దేశ భవిష్యత్తును మున్ముందు ఆ పార్టీ తీసుకోవాలని.

వియోపాల్డువిల్లికి బ్రిగేడియర్ రిఖ్యే ఆగమనం

